# వైద్య విజ్ఞానం

## కళ్ళ కలక

**డాక్టర్ గుంటుపల్లి రాధాకృష్ణమూర్తి**

కొంచెం కనుదోయి నిప్పుకణికెల్లా ఎర్రగా ఉన్నాయి. కమలకు కళ్ళలో పుసులు విపరీతంగా కడుతున్నాయి. కల్పలత కళ్ళు చికిలించుకుని, వెలుతురు చూడనివ్వకుండా మూతలు పడుతూ, నీరు కారుతూ ఉన్నాయి. నిద్ర లేచేసరికి నిర్మల నేత్రాలు రెండూ పుసులతో కరుచుకుపోయి మూత పడి ఉంటాయి. నీళ్ళు పోసి నెమ్మదిగా తుడిస్తేనే గానీ కళ్ళు తెరుపుడు పడవు.

### లక్షణాలు

కళ్ళకలక అందరికీ ఎప్పుడో ఒకప్పుడు వచ్చేదే. కళ్ళు ఎర్రబడి, నీరు కారుతూ, పుసులు కడుతూ, వెలుగు చూడనివ్వకుండా కళ్ళు మూతలు పడిపోతూ, పుసులు పేరుకొని రెప్పలు అంటుకుంటూ, కళ్ళలో ఇసకపోసినట్లు గుచ్చుకుంటూ బాధగా ఉండే పరిస్థితినే కళ్ళకలక అంటారు. రాయలసీమలో హరిహరరాయులు 'కళ్ళు కుట్టాయి' అంటాడు. సర్కారులో సింహాచలం 'కళ్ళు కలిగాయి' అంటాడు. తెలంగాణాలో కొమరెల్లి 'కళ్ళు వచ్చాయి' అంటాడు.

ఎవరు ఎలా అన్నా, కళ్ళకలక సులువుగా ఇతరులకు వ్యాపించే అంటువ్యాధి. కళ్ళలోని పుసి ద్వారా కళ్ళు తుడుచుకున్న తువ్వాళ్ళూ, చేతిగుడ్డలూ ద్వారా, రోగులు ఉపయోగించే వస్త్రాల ద్వారా, గాలి ఆడని ఇరుకు ఇళ్ళలో అరుదుగా వీచే గాలిద్వారా కళ్ళకలక వ్యాపించగలదు. ఇది అనేక రకాల క్రిముల వల్ల అనేక స్థాయిల తీవ్రతలతో వస్తూ ఉంటుంది. ఇది ఉద్ధృతంగా తరుణవ్యాధిలాగా నైనా రావచ్చు (ఎక్యూట్ కెటారల్ కంజక్టివైటిస్); లేదా నెలల తరబడి వేధించే దీర్ఘవ్యాధిగా నైనా (క్రానిక్ కంజక్టివైటిస్) రావచ్చు.

కళ్ళు తెరుపుడు పడక, వెలుగు చూడనివ్వక, నీరు విపరీతంగా కారుతూ, దీపం చుట్టూ రంగు రంగుల చక్రాలు ఇంద్రధనుస్సులా (కలర్ హేలోస్) కనబడుతూ ఉంటే కారే నీటినీ, కట్టే పుసులనూ తుడుచుకోలేక పడే బాధ యమయాతనలాగా ఉంటుంది. కళ్ళు మిరపపొడి పోసినట్లు మెరమెర లాడుతుంటాయి. కంట్లో నలుసు పడ్డట్టు గరగర లాడుతూ ఉంటుంది. పరికించి చూస్తే కంట్లో ఏదీ ఉండదు. కంట్లో ఇసకపోసినట్లు గుచ్చుకుంటూ ఉంటుంది కానీ, పోటు ఉండదు.

తెల్లగుడ్డు అంతా నిప్పుకణికెలుగా ఎర్రబడి ఉంటుంది. రక్తనాళాల చారలు ఉబ్బి ఎర్రగా కనబడతాయి. నల్లగుడ్డు మాత్రం చాలావరకూ నిర్మలంగానే ఉంటుంది. నేత్రధనుస్సు (ఐరిస్) లో గానీ, కంటిపాప (ప్యూపిల్) లో గానీ, కంటిలోపలి భాగాలలో గానీ సాధారణంగా మార్పులు ఉండవు.

### రకాలు

కళ్ళకలక తరుణవ్యాధిగా నైనా, దీర్ఘవ్యాధిగానైనా రావచ్చు. తరుణ వ్యాధులలో మామూలు కళ్ళకలక ముఖ్యమైనది. ఇది స్టెఫిలో కాక్కస్, స్ట్రెప్టో కాక్కస్, న్యూమో కాక్కస్ వగైరా క్రిముల వల్ల సంభవిస్తుంది. ఒక్కొక్కప్పుడు ఇది వైరస్ జాతుల వల్లకూడా రావచ్చు. గోనో కాక్కస్ క్రిముల వల్ల ఒక ప్రత్యేకమైన కళ్ళకలక సంప్రాప్తిస్తుంది. దీనిని చీముతోకూడిన కళ్ళ కలక అంటారు.

దీర్ఘవ్యాధిగా వచ్చే వాటిలోకూడా అనేక రకాలు ఉన్నాయి. మామూలు కళ్ళకలక నెలలూ, కాలాలూ వేధించవచ్చు. ఎలర్జీ వల్ల వచ్చే కలకలు కొన్ని ఋతువుల్లో రావచ్చు. ఉద్యోగరీత్యా కొన్ని పొగలూ, మందులూ, కాంతి కిరణాలూ సోకటం వల్లకూడా కొన్ని రకాల కళ్ళ కలకలు సంభవించవచ్చు. అన్నిటికన్నా ముఖ్యమైనది ట్రకోమా అనే దీర్ఘవ్యాధి. ఒక్కొక్కప్పుడు శరీర అనారోగ్యం వల్లా, కళ్ళజోడు అవసరమయ్యే దృష్టిదోషం వల్లా, ఆహార లోపాల వల్లాకూడా ఇది తటస్థించవచ్చు.

కొన్ని సమయాలలో నెల నిండని (21 రోజులలోపలి) పసిగుడ్డులోనూ, అరుదుగా పెద్దవారిలోనూ రెప్పలు తెరిస్తే చీము పెల్లుబికి రావటం కద్దు. ఇది చాలా తీవ్రమైన వ్యాధి అని గుర్తించి వెంటనే చికిత్స ప్రారంభించాలి.

చీముతోకూడిన కళ్ళకలక (ప్యూరులెంట్ కంజక్టివైటిస్) కు కారణం సెగ లేక గొనోరియా అనే వ్యాధి. ఇది స్త్రీ పురుష సంపర్కం వల్ల వ్యాపించే సుఖవ్యాధి. మలినపూరితమైన దుస్తుల వల్లా, వేళ్ళవల్లాకూడా గోనోకాక్కస్ క్రిములు వ్యాప్తిచెందగలవు.

ఈ కళ్ళకలక ఏ వయసులోనైనా రావచ్చు. సామాన్యంగా పాపాయికి 21 రోజులలోపుగా వచ్చే కళ్ళకలకను ఆఫ్తాల్మియా నియోనెటోరం అంటారు. దీనికి కారణం తల్లి జననేంద్రియాలలోని క్రిమిసమూహమే. సామాన్యంగా ఇది గోనోకాక్కస్ క్రిమే కావచ్చు. అరుదుగా ఇతర క్రిములుకూడా ఈ పరిస్థితి కలిగించవచ్చు. తక్షణమే దీనికి చికిత్స జరగకపోతే శుక్లమండలంలో పుండ్లు ఏర్పడి, చీము పట్టి కళ్ళు పోగలవు. పుండు చితికి కళ్ళ లోని సొన అంతా బయటికి వచ్చేస్తే గుడ్డు మెత్తబడి, లోతుకుపోయి లొత్త పడిపోతుంటుంది. లేకపోతే కళ్ళు కాయలు కాసి ఉబ్బెత్తుగా ఉంటాయి. ఎలాగున్నప్పటికీ చూపు మాత్రం పూర్తిగా దెబ్బ తింటుంది.

### చికిత్స

పుసులు విపరీతంగా కట్టేటప్పుడూ, రెప్పలచాటునుంచి చీము పెల్లుబికి వచ్చేటప్పుడూ [illegible] మొదట తడిదూది ఉండలతో కళ్ళు తుడిచి శుభ్రం చెయ్యాలి. సెలైన్‌తోగానీ, బోరిక్‌లోషన్‌తో గానీ కళ్ళు బాగా కడగాలి. నల్లగుడ్డులో మార్పు లేవీ లేవు కదా అనే విషయం తెలుసుకోవాలి. అప్పటికప్పుడు తయారు చేసిన పెనిసిలిన్ చుక్కలు (2500 యూనిట్స్/సి. సి.) ప్రతి నిమిష నిమిషానికీ ఒక అరగంట సేపూ, అయిదు నిమిషాలకొకసారి మరొక అరగంట సేపూ, అరగంట కొకసారి చొప్పున ఒక రోజల్లా వేస్తే ఉపశమనం కలిగి తీరుతుంది. మరునాడుకూడా గంట కొకసారి చొప్పున పెనిసిలిన్ చుక్కలు వెయ్యాలి. ఇవి 24 గంటలకొకసారి మళ్ళీ తయారుచేసుకుంటూ ఎండ తగలని చోట ఉంచి వాడుకోవాలి. రాత్రి పడుకోబోయే ముందు టెరామైసిన్ లాంటి కంటి ఆయింట్‌మెంటు కంట్లో వేసి రెప్పలకు పూస్తే, రెప్పలు పుసులతో

---

"ఇంతకీ పిల్ల వివరా లేమిటి వాయనా?" అని అడిగింది సుశీలమ్మ.

"ఆవిడ ఆడపిల్లల స్కూల్లో సోషల్ స్టడీస్ టీచర్. ముప్పై ఏళ్ళుంటాయి. ఒక రోజు మా అమ్మాయి స్కూలుకి లేటుగా వెళ్ళిందని ఇంటికి పంపించి వేసింది. మర్నాడు విషయం కనుక్కుందామని, నాకు వంటలో సహాయం చెయ్యటం వల్ల ఆలస్యం అయిందని క్షమాపణలు చెప్పుకునే ఉద్దేశంతో వెళ్ళాను. అల్లా పరిచయమయింది ఆవిడ. నెమ్మదిగా ఆవిడకూడా నాలాంటి పరిస్థితుల్లోనే ఉండి మగపని, ఆడపని చేసుకోలేక సతమత మవుతోందని తెలుసుకున్నాను. వారం రోజుల క్రితం ఆమెను నేను పెళ్ళి చేసుకుంటా నన్నాను. మొదట్లో భయపడినా, తరవాత ఒప్పుకుంది. బాబయ్యగారితో అంతకు ముందే చెప్పాను. ఆమెను ఒప్పుకోనీ ముందు, తరవాత పిన్నికి నచ్చ చెప్పుదువు గానీలే అన్నా రాయన."

"నచ్చజెప్పడాని కేముంది?" అని అడిగింది సుశీలమ్మ.

"ఆమెకు పూర్వమే పెళ్ళయింది. భర్త వదిలిపెట్టిన నిర్భాగ్యురాలు. ఒక కొడు కున్నాడు" అని అసలు విషయం చెప్పాడు విజయ్.

"పెళ్ళయి పిల్లాడున్న దాన్నా!" అంటూ సుజాతా, సుశీలమ్మా ఆశ్చర్య పోయారు.

"మిమ్మల్ని చూసి నేను గర్విస్తున్నాను, విజయ్! ఆడవాళ్ళకి కొన్ని పాప్యులర్ సెంటిమెంట్స్ ఉంటాయి. ఇందాకా ఆరు నెలలు తిరక్కుండానే... అన్న వాళ్ళే పిల్లలున్న దాన్నా... అంటారు. ఫర్‌గెట్ వాట్ దే సే నౌ. దే విల్ బి ఆల్ రైట్ సూన్" అన్నాడు శేఖర్, స్నేహపూర్వకంగా విజయ్ చెయ్యి నొక్కుతూ. ★